


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 248 | మంగళవారం 09- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## మోదీజీ.. ట్రంప్ అవమానాలు మర్చిపోయారా?

:శశిథరూర్



# రండి.. మా పార్టీలో చేరండి..

### తెలంగాణలో మీనాక్షి నటరాజన్ ఆపరేషన్ ఆకర్ష్

●కాంగ్రెస్‌లోకి నేతల ఆహ్వానం: మూడు వర్గాలుగా విభజించి వ్యూహాత్మక ముందడుగు ●పదవులు, ప్రాధాన్యత పార్టీకి చేసిన సేవల ఆధారంగా ● అంతర్గత సమతుల్యత కోసం కొత్త వ్యూహం: తెలంగాణ కాంగ్రెస్‌లో ఆపరేషన్ ఆకర్ష్ ●త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ: కాంగ్రెస్ నేతలకు మీనాక్షి నటరాజన్ హామీ



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఇతర పార్టీల నేతల్ని చేర్చుకునేందుకు పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయంటూ పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో మీనాక్షి నటరాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు పార్టీలోకి వచ్చినా స్వాగతిస్తామన్న ఆమె.. త్వరలోనే నామినేటెడ్,కార్పొరేషన్ పోస్టులు భర్తీ చేస్తామని సూచించారు.

# తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్

### : మల్లు భట్టి విక్రమార్క



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధితో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని నొక్కిచెప్పారు. కర్ణాటక, హర్యానాలను అధిగమించి తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిందని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు.

వార్షిక రుణ ప్రణాళికలో మొదటి క్వార్టర్‌లోనే 33.64శాతం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.

## వెనక్కి తగ్గేదే లేదు..

## కల్వకుంట్ల కవిత హాట్ కామెంట్స్



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేస్తోందని మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ కులాల నాయకులతో ఆమె భేటీ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

# ఈ వారం మేడారంకు వస్తా

### లోకల్ సెంటిమెంట్ గౌరవించండి.. ఆలయాల అభివృద్ధి సమీక్షలో సీఎం కీలక సూచన



సోమవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమీక్షలో మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు సీఎంకు వివరించారు.

అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## రేవంత్‌రెడ్డిపై పరువునష్టం దావా కేసును కొట్టివేసిన సుప్రీం



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

### తెలంగాణ భాజపా చీఫ్



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు.

## పనితీరును బట్టే పదవులుండాలి..

### అధ్యక్ష పదవిపై ఎంపీ అర్వింద్



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి నేను కూడా అడిగానన్నారు.తాజాగా ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన అర్వింద్.. నేను అహంకారిని అనే ఆరోపిస్తుంటారు. నేను పార్టీలో చేరి 8 ఏళ్లు అయింది. ఎవరిపై అహంకారంతో ఉన్నాను? దీనికి జవాబు ఉండదన్నారు.


## ఆ క్రెడిట్ సీఎం రేవంత్‌రెడ్డిదే..

### రాజాసింగ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనం చాలా ప్రశాంతంగా పూర్తి అయిందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు. పోలీస్, మున్సిపల్, నీటి శాఖ, ట్రాఫిక్ శాఖ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిమజ్జన కార్యక్రమానికి బాగా సహకరించారని తెలిపారు.

## ఐడెంటిటీ ప్రూఫ్‌గా ఆధార్‌ను పరిగణించాల్సిందే..



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఆధార్ కార్డును ఐడెంటిటీ ప్రూఫ్‌గా పరిగణించాల్సిందేనని ఎన్నికల కమిషన్‌కు ఆదేశించింది. ఈ నిర్ణయంతో ప్రజలకు ఎన్నికల సమయంలో తమ గుర్తింపు సులభంగా నిరూపించుకునే అవకాశం కలగబోతుంది. సుప్రీంకోర్టు ఈ ఆదేశాన్ని ఇవ్వడానికి గల ముఖ్య కారణం..

# ఉప రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనటం లేదు



●నోటా లేకపోతే ఓటే లేదు ●రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం: ఇద్దరు అభ్యర్థులు మంచోళ్లే కానీ మద్దతు లేదు ●యూరియా సమస్య పరిష్కారమయ్యేదాకా మౌనమే ఓటు ●రాజకీయ ఇరుకుల మధ్య బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్ణయం – ఉప రాష్ట్రపతి ఎన్నికపై బీఆర్ఎస్ స్పష్టత

**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** 2025, సెప్టెంబర్ 9వ తేదీ జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనటం లేదని.. ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు స్పష్టం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రెండు పార్టీల అభ్యర్థులు మంచోళ్లే అని.. అంతకంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం అంటూ చెప్పుకొచ్చారాయన. ఉప రాష్ట్రపతి ఎన్నికలో నోటా ఉంటే నోటాకు ఓటేసేవాళ్లం అని స్పష్టం చేసిన కేటీఆర్.. నోటా లేకపోవడంతో ఓటింగ్‌కు దూరంగా ఉంటామన్నారు.

యూరియా కొరత వల్ల తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని.. వాళ్ల సమస్య పరిష్కరించినోళ్లకే ఓటేస్తామని ముందుగానే చెప్పామంటూ వివరణ ఇచ్చారు కేటీఆర్. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వానికి సోయి లేదని.. తెలంగాణ ప్రజల పక్షాన మేము ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉంటామని స్పష్టం చేశారు కేటీఆర్. తెల్లారితే ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనున్న వేళ కేటీఆర్ క్లారిటీ ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ ఏ అభ్యర్థికి మద్దతు ఇస్తుందని కేడర్ లో నెలకొన్న గందరగోళం వీడింది.

## కవిత వివాదంపై మాట్లాడేదేమీ లేదు కేటీఆర్ క్లారిటీ

**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ పై ఆమె సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సోమవారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కవిత ఇష్యూపై కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కవిత ఎపిసోడ్ ముగిసింది.. ఆమె వ్యాఖ్యలపై పార్టీలో చర్చించి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశారు. కవితపై చర్యలకు తీసుకున్నాక ఇక ఆ ఇష్యూపై మాట్లాడేదేమి లేదని తేల్చి చెప్పారు.

పార్టీ వ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడటం, పార్టీ కీలక నేతలపై విమర్శలు

## భారత రాష్ట్ర సమితి ఉత్తుత్తి కబుర్లు చెబుతోంది: చామల



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో భారత రాష్ట్ర సమితికి సున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. యూరియా ఇవ్వలేదు కాబట్టి ఎన్నికలకు దూరంగా ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్రసమితిని ఇబ్బంది పెడుతోంది కాబట్టి ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్

### : మల్లు భట్టి విక్రమార్క



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తోందని చెప్పుకొచ్చారు మల్లు భట్టి విక్రమార్క.

రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట రూ.30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని.. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని ఉద్ఘాటించారు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని సూచించారు. ఆస్తుల తాకట్టు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలని మార్గ నిర్దేశం చేశారు. బ్యాంకుల అధికారులు రైతులను ఒత్తిడి చేయొద్దని కోరారు. రైతుల విషయంలో బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచించాలని మల్లు భట్టి విక్రమార్క సూచించారు.

## కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

### : తెలంగాణ భాజపా చీఫ్

**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

## ఐడెంటిటీ ప్రూఫ్‌గా ఆధార్ ను పరిగణించాల్సిందే.. ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశం!

**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఆధార్ కార్డును ఐడెంటిటీ ప్రూఫ్‌గా పరిగణించాల్సిందేనని ఎన్నికల కమిషన్‌కు ఆదేశించింది. ఈ నిర్ణయంతో ప్రజలకు ఎన్నికల సమయంలో తమ గుర్తింపు సులభంగా నిరూపించుకునే అవకాశం కలగబోతుంది. సుప్రీంకోర్టు ఈ ఆదేశాన్ని ఇవ్వడానికి గల ముఖ్య కారణం.. ప్రస్తుతం ఆధార్ కార్డు దేశంలో అత్యంత నమ్మదగిన గుర్తింపు పత్రంగా ఉండడమే. ప్రభుత్వానికి, ప్రజలకు అనేక సేవలు అందించడంలో ఆధార్ కీలక పాత్ర పోషిస్తోంది. కానీ, ఇప్పటివరకు ఎన్నికల సమయంలో ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్‌గా పరిగణించడంలో అనేక పరిమితులు ఉండటం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురైన సందర్భాలు ఉండేవి. ఇకపై, ఎన్నికల కమిషన్ ఆధార్ కార్డు ఆధారంగా ఓటర్ల గుర్తింపును సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను, న్యాయసమానత్వాన్ని పెంపొందించడంలో ముఖ్యంగా దోహదపడనుంచి. అలాగే వినియోగదారులకి సౌకర్యాన్ని అందిస్తూ, అవినీతిని తగ్గించడంలో కూడా ఇది దోహదపడుతుంది. ఈ కొత్త మార్పు ప్రస్తుత ఎన్నికల వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే సూచనగా భావిస్తున్నారు. రాష్ట్రాల వారీగా, నియమావళి ప్రకారం దీనిని అమలు చేయడం ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్నారు. ఆ సమయంలో అన్ని నియమాలు, ప్రక్రియలు ప్రజలకు తేలికగా అందుబాటులో ఉండేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోనుంది.

## మూసీ పునరుజ్జీవం పనులకు సీఎం రేవంత్ శ్రీకారం.. గోదావరి డ్రికింగ్ వాటర్ స్కీమ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మూసీ పునరుజ్జీవం పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు సోమవారం ఆయన గండిపేట్ లో రూ.7,360 కోట్ల వ్యయంతో చేపట్టబోయే గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ప్రాజెక్టు ఫేజ్–2,3 పనులకు శంకుస్థాపన చేశారు. ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపాలన్న ఉద్దేశంతో రేవంత్ సర్కార్ ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదేవిధంగా ఓఆర్ఆర్ ఫేజ్–2లోని ప్రాంతాలకు తాగునీటి సరఫరా కోసం చేపట్టిన ప్రాజెక్టులో నిర్మించిన 15 కొత్త రిజర్వాయర్లను కూడా సీఎం ప్రారంభించన్నున్నారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్) విధానంలో చేపట్టనున్నారు. ఇందు కోసం ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి పెడుతుండగా.. కాంట్రాక్టు సంస్థ 60 శాతం నిధులను సమకూర్చుకోనుంది. ఈ మొత్తం పనులు ప్రారంభించిన నుంచి రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలించనున్నారు. దీంతో మూసీ పునరుజ్జీవానికి 2.5 టీఎంసీల నీటిని కేటాయించి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నింపనున్నారు. మిగతా 17.5 టీఎంసీలను హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. నీటి తరలింపులో భాగంగా నగరంలో ఉన్న 7 చెరువులను కూడా అదే నీటితో నింపనున్నారు. 2027 డిసెంబరు నాటికి హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేందుకు, ప్రతిరోజూ నల్లా నీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును సర్కార్ చేపడుతుండటం విశేషం. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అంతకు ముందు కోకాపేటలోని నియోపోలిస్ ట్రంపెట్ జంక్షన్‌ను ప్రారంభించారు.

## రండి.. మా పార్టీలో చేరండి'.. తెలంగాణలో మీనాక్షి నటరాజన్ ఆపరేషన్ ఆకర్ష్

అయితే ఇప్పుడు మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. ఆమె పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో చేసిన ప్రకటనల ఆధారంగా, ఇది కేవలం నేతలను చేర్చుకోవడమే కాకుండా, పార్టీలో అంతర్గత సమీకరణలను సమతుల్యం చేయడానికి కూడా ఒక వ్యూహంగా కనిపిస్తోంది. ఇందుకోసం పార్టీలోని నేతలను మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్నవారు,ఎన్నికల ముందు ఇతర పార్టీల నుంచి వచ్చినవారు, అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరినవారు ఇలా మూడు వర్గాలుగా విభజించారు. వాటి ఆధారంగా పదేళ్లుగా పార్టీలో ఉన్నవారికి ప్రాధాన్యత, కేటగిరీల వారీగా నామినేటెడ్ పదవుల భర్తీ జరుగుతుంది. అంటే పార్టీలో ఉన్న కాలం, నిబద్ధత ఆధారంగా అవకాశాలు కల్పించనున్నారు.

## కవిత వివాదంపై మాట్లాడేదేమీ లేదు

### : కేటీఆర్ క్లారిటీ

గత కొద్ది రోజులుగా కవిత ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్‌కి నష్టం కలిగించే విధంగా ఉన్నందున ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి హరీష్ రావు, సంతోష్ రావే కారణమని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ ఇద్దరూ అవినీతి అనకొండలు అన్న కవిత.. హరీష్ రావు, సంతోష్ రావు వల్లే తన తండ్రి కేసీఆర్ కు అవినీతి మరక అంటుకుందన్నారు. కవిత తనపై ఆరోపణలు చేసిన సమయంలో లండన్ లో ఉన్న హరీష్ రావు తిరిగి వచ్చాక ఆమె కామెంట్స్‌పై రియాక్ట్ అయ్యారు. తన జీవితం తెరిచిన పుస్తకమని.. తనపై చేసిన ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా అంటూ నార్మల్ గా స్పందించారు హరీష్ రావు. కవిత ఇష్యూపై ఇప్పటి వరకు ఆమె తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ బహిరంగంగా ఎక్కడ రియాక్ట్ కాలేదు. తాజాగా తన సోదరి కవిత ఇష్యూపై కేటీఆర్ నోరు విప్పారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనటం లేదు: కేటీఆర్

జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. 2025, సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా.. అధికార ఎన్డీఏ కూటమి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను బరిలోకి దింపగా.. ఇండీ కూటమి తరుపున సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు.

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీతో బీఆర్ఎస్ కు రాజకీయ పోరు ఉండటంతో ఈ రెండింట్లో ఏ వర్గానికి మద్దతు ఇచ్చిన ఇరకాటంలో పడే అవకాశం ఉండటంతో బీఆర్ఎస్ మొత్తానికి ఓటింగ్ కే దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. హైకమాండ్ నిర్ణయం మేరకు ఈ నలుగురు ఎంపీలు ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండనున్నారు.

## ఈ వారం మేడారంకు వస్తా



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమీక్షలో మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు సీఎంకు వివరించారు. మేడారం మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం.. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు.

## ఆ క్రెడిట్ సీఎం రేవంత్‌రెడ్డిదే.. రాజాసింగ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనం చాలా ప్రశాంతంగా పూర్తి అయిందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు. పోలీస్, మున్సిపల్, నీటి శాఖ, ట్రాఫిక్ శాఖ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిమజ్జన కార్యక్రమానికి బాగా సహకరించారని తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు రాజాసింగ్. ట్యాంకుబండ్‌పై జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరుండి నిరంతరం పర్యవేక్షించారని.. ఈ క్రెడిట్ ఆయనకే దక్కుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొన్ని సూచనలు చేశారు రాజాసింగ్. వినాయక్ సాగర్ నీరు మురికిగా ఉందని.. దురదృష్టవశాత్తూ దేవుళ్ల నిమజ్జనాలను కూడా ఆ నీటిలోనే చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాజాసింగ్. ఇలా చేస్తే పాపం చేస్తున్నట్లు అవుతోందని చెప్పుకొచ్చారు. వినాయక్ సాగర్ నీటిని పరిశుభ్రం చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ కూడా గతంలో చెప్పారని గుర్తుచేశారు. వినాయక్ సాగర్‌లోకి మురికి కాలువ నీరు వస్తోందని.. ఆ నీటిని మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వినాయక్ సాగర్‌ను వర్షపు నీటితో నింపాలని సూచించారు. రాబోయే ఏడాది వినాయక్ సాగర్‌లో చేసే గణనాథుల నిమజ్జనాలను మంచి వర్షపు నీటిలో చేయాలని సూచించారు. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. ఇలా చేస్తే రేవంత్‌రెడ్డికి, గణేష్ భక్తులందరికీ తప్పకుండా స్వామివారి ఆశీర్వాదం లభిస్తుందని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.

## వెనక్కి తగ్గేదే లేదు.. కల్వకుంట్ల కవిత హాట్ కామెంట్స్



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేస్తోందని మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ కులాల నాయకులతో ఆమె భేటీ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ఇంత వరకు తెలంగాణ బీసీల రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు పార్లమెంట్ లో ప్రస్తావించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కామెంట్ చేశారు. బీసీ సంఘాలను కలుపుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

## భారత రాష్ట్ర సమితి ఉత్తుత్తి కబుర్లు చెబుతోంది : చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో భారత రాష్ట్ర సమితికి సున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. యూరియా ఇవ్వలేదు కాబట్టి ఎన్నికలకు దూరంగా ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్రసమితిని ఇబ్బంది పెడుతోంది కాబట్టి ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు విధాలుగా వారు ఎన్నికల్లో పాల్గొనకుండా ఉన్న విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు.

తెరాసగా ఆవిర్భవించి తెలంగాణ సెంటిమెంట్‌కు దూరంగా భారత రాష్ట్రసమితిగా పేరు మార్చినప్పుడే.. తెలంగాణ అంశాన్ని ఆ పార్టీ మర్చిపోయిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఏ పార్టీకీ చెందిన వారు కాదని, ప్రజాస్వామ్యం గురించి మంచి అవగాహన ఉన్న వ్యక్తికి ఓటు వేయకపోవడం, ఎన్నికలకు దూరంగా ఉండటం చూస్తే లోక్‌సభ, రాజ్యసభలో కూడా భారత రాష్ట్ర సమితి అవసరం లేని పార్టీగా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

## రేవంత్‌రెడ్డిపై పరువునష్టం దావా కేసును కొట్టివేసిన సుప్రీం



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## పనితీరును బట్టే పదవులుండాలి.. అధ్యక్ష పదవిపై ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి నేను కూడా అడిగానన్నారు. తాజాగా ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన అర్వింద్.. నేను అహంకారిని అనే ఆరోపిస్తుంటారు. నేను పార్టీలో చేరి 8 ఏళ్లు అయింది. ఎవరిపై అహంకారంతో ఉన్నాను? దీనికి జవాబు ఉండదన్నారు. పనితీరును బట్టి పదవులు ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సీఎం అని బీజేపీ డిక్లేర్ చేసింది. ఈ విషయంపై నన్ను హైకమాండ్ అడింగింది. అందుకు తాను బీసీ సీఎం ఎందుకు డిక్లేర్ చేశారో మీకు తెలుసు. కానీ కిషన్ రెడ్డి, డీకే అరుణ, జితేందర్ రెడ్డి లాంటి సీనియర్ రెడ్డి నేతలు ఎవరూ అసెంబ్లీకి పోటీ చేయకపోతే బీసీ సీఎం డిక్లరేషన్ కు విలువ ఎక్కడుంటుంది అని నేను హైకమాండ్ ను అడిగానన్నారు. ప్రజల ముందు ఒక సందేశాన్ని పెట్టినప్పుడు అందుకు తగిన వ్యవహారం కూడా ఉండాలని హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను ఇష్టపడతారు లేదా ఇష్టపడరు. కానీ బీఆర్ఎస్ ను మాత్రం ద్వేషిస్తున్నారని అన్నారు. 2014 కు ముందు కేసీఆర్ కు ఫ్యాన్ కాని వారు ఎవరు లేరని, ఆ సమయంలో తానుకూడా కేసీఆర్ కు ఫ్యానేనంటూ ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. కానీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ డిజాస్టర్ అని విమర్శించారు. కేటీఆర్, కవిత వల్ల కేసీఆర్ మరింత డిజాస్టర్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ కు వారి భాషలోనే సమాధానం ఇస్తానని కవిత విషయంలో నేను ఎప్పుడు నోరు జారలేదన్నారు. నేను మాట్లాడితే అవతలి వారికి ఘాటుగానే తగులుతాయన్నారు. రాజకీయాల్లో నాకు ఏదైనా అవగాహన ఉంది అంటే కేవలం నా తండ్రి డి.శ్రీనివాస్ కారణం అన్నారు. ఆయనే నా రాజకీయ గురువు అన్నారు. చరిత్రలో ఆయన కంటే సక్సెస్ ఫుల్ పీసీసీ చీఫ్ ఎవరు లేరు మరెవరూ ఉండబోరన్నారు.

## మోదీజీ.. ట్రంప్ అవమానాలు మర్చిపోయారా?: శశిథరూర్



**న్యూస్ డెస్క్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** అమెరికా, భారత్ మధ్య నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త మాటల మర్మమేమిటో తెలుసుకోవాలన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తతోనే స్వాగతించాలని.. ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయని ప్రధాని మోదీకి సూచించారు. ఇదే సమయంలో రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలి ఉన్నాయని గుర్తు చేశారు.

భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలంగా మాట్లాడగానే ప్రధాని మోదీ స్పందించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ.. ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి. ఎప్పుడు ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదు. భారత్ అనుకూల వ్యాఖ్యలపై ప్రధాని మోదీ చాలా త్వరగా స్పందించారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నాను. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం.

రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. కాబట్టి అంత త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉంది. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ట్రంప్ వల్ల కలిగిన బాధ, అవమానాన్ని త్వరగా మర్చిపోలేం అని కీలక వ్యాఖ్యలు చేశారు.

ఇదిలా ఉండగా.. భారత్‌పైనా, ప్రధాని నరేంద్ర మోదీపైనా ఉన్నట్టుండి ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. 'భారత్‌తో అమెరికాకు ప్రత్యేక బంధం ఉంది. ముఖ్యంగా మోదీ ఓ అద్భుతమైన ప్రధాని. ఓ గొప్ప వ్యక్తి కూడా. ఆయనతో నాకు గొప్ప స్నేహ బంధముంది. అదెప్పటికీ కొనసాగుతుంది' అని చెప్పుకొచ్చారు. దీనిపై మోదీ వెంటనే స్పందిస్తూ.. 'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరిని ఎంతగానో అభినందిస్తున్నా. భారత–అమెరికా భాగస్వామ్యంపై ఆయన సానుకూల వ్యాఖ్యలు, రెండు దేశాల ప్రత్యేక బంధాన్ని అభినందించిన తీరు ప్రశంసనీయం' అని పేర్కొన్నారు. ట్రంప్ మీడియా భేటీ తర్వాత కొద్ది గంటలకే ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు.

# పని భారంతో ఏఎన్ఎంల ప్రాణాలు తీయొద్దు

## -కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంల ధర్నా





**ఖమ్మం టౌన్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలపై పని భారాన్ని మోపి వారి ప్రాణాలను హరించవద్దని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటియుసి రాష్ట్ర సమితి ఎన్సిడి తో పాటు ఆన్లైన్ అప్లను రద్దు చేసి పని భారాన్ని తగ్గించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం. అవుట్ సోర్సింగ్ ఏఎన్ఎం, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పేపర్స్ ప్రోగ్రామ్స్ అంటూ మొబైల్ అప్లికేషన్ను (యాప్స్) తీసుకువచ్చి ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 32 రకాల మొబైల్ అప్లికేషన్స్ అప్లోడ్ చేయాలంటే సుమారు 16 గంటల సమయం పడుతుందన్నారు. ఒక వైపు ప్రజల ఆరోగ్యం గురించి సర్వేలు, స్క్రీనింగ్ చేస్తూనే మరో వైపు ఆన్లైన్లో పనులు చేయాలంటే ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాన్ కమినకబుల్ డిసిజెస్ (ఎన్సీడి) ప్రోగ్రాంలో 35 శాతం పాప్షన్లను స్క్రీనింగ్ చేయాల్సిన బాధ్యత ఏఎన్ఎంలపై ఉందన్నారు. ఒక వ్యక్తికి స్క్రీనింగ్ చేయాలంటే 20 నుంచి 30 నిమిషాలు పడుతుందని ఆన్లైన్ చేయడానికి మరో 20 నిమిషాలు పడుతుందని దాదాపు ఒక గంట పాటు ఒక వ్యక్తికి సమయం వృథా అవుతుందన్నారు. 2017 2018 సంవత్సరంలో ఎన్సిడి ప్రోగ్రాంకు కావాల్సిన డేటా మొత్తాన్ని ఏఎన్ఎంలు అధికారులకు చేరవేశారని ప్రస్తుతం ఆ డేటా తమ వద్ద లేదంటూ మరల కొత్తగా స్క్రీనింగ్ చేయాలని అధికారులు ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమాంజసమన్నారు. సెలవు పెట్టుకున్న, అనారోగ్యంగా ఉన్న ఆన్లైన్ పని తప్పనిసరిగా చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని దీనితో ఏఎన్ఎంలు పని ఒత్తిడికి గురై బ్రెయిన్ ట్యూమర్లు, బిపి, షుగర్లతో పాటు స్పాండ్లైటిస్ వంటి వ్యాధులకు గురవుతున్నారన్నారు. ఆన్లైన్ కార్యక్రమాల్లో సాంకేతిక లోపంతో జాప్యం జరిగినా అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఏఎన్ఎంలపై పని ఒత్తిడి తగ్గించడం, వేధింపులు మానకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఫస్ట్ ఏఎన్ఎం నాయకులు కృష్ణకుమారి,నాగమణి, సరోజ, విజయలక్ష్మి, సరస్వతి, సీత, ముంతాజ్, జ్యోతి, రెండవ ఏఎన్ఎం సంఘం జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, శైలజ, హేమ, సుగుణ, మంగమ్మ, భవాని, నిర్మల, శోభ, స్వాతిరెడ్డి, అబేదా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సి కమిషన్ ను కలిసిన ఆర్ పిఐ నేత సంజీవ రావు



**ఢిల్లీ బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఢిల్లీలో నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా పలు సమస్యలపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ ఆర్గనైజర్, ఆంధ్ర, తెలంగాణ అబ్జర్వర్ కొంపల్లి ప్రభుదాస్ నేతృత్వంలో ఆర్ పిఐ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు, గుండెల దేవరాములు, పతంగి లింగయ్య, బొద్దుల వెంకటేష్ గార్లు కలవడం జరిగింది. నేషనల్ ఎస్సి కమిషన్ కలిసి తెలంగాణలోని ఎస్సీలపై జరుగుతున్న దౌర్జన్యాలు దానికి తోడు అధికారుల నిర్లక్ష్యవైకరి ఎస్సీలపై జరుగుతున్న అన్యాయాలపై విన్నవించగా సానుకూలంగా స్పందించి, ఖమ్మం జిల్లాలో ఎస్ఎస్సి అట్రాసిటీ కేసులపై ప్రభుత్వ అధికారులు ఉన్నోళ్లపైన కుమ్మ కాస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు పేదలపై జరుగుతున్న ఎస్ఎస్సి అట్రాసిటీ కేసులపై నిర్లక్ష్యంగా తప్పుడు సమాచారాలు ఇస్తూ పంపుతున్న వైనం దానిపట్ల ఆర్పిఐ పార్టీ రాష్ట్ర వర్కింగ్ నగరికంటి సంజీవరావు గారు ఆయన దృష్టికి వచ్చాయి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ గారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్టేట్ ఎస్ఎస్సి కమిషన్ దృష్టి కూడా తీసుకెళ్లారు దీనికి జాతీయ చైర్మన్ గారు త్వరలో తెలంగాణలో రివ్యూ నిర్వహించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## కేటీఆర్ తో బిఆర్ఎస్ ఎంపీ సహా పలువురి ఇష్టాగోష్టి



**హైదరాబాద్ బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్ లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో ఇష్టాగోష్టి జరిపారు.ఎంపీ రవిచంద్ర అమెరికా పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకున్నారు. తెలంగాణ భవన్ లో మధ్యాహ్నం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్ తో పాటు పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆ తర్వాత వారు కేటీఆర్,మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలతో కలిసి జేఆర్సీ కన్వెన్షన్ హాలులో జరిగిన ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి స్వర్గీయ కనకరత్నం దశదిన కర్మకాండకు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

## సంస్థాగత ఎన్నికలపై సమీక్ష



**హైదరాబాద్ బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సంస్థాగత ఎన్నికలపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం గాంధీభవన్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇంచార్జి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసి అధ్యక్షులు,టిపిసిసి ఉమ్మడి ఇంచార్జీలు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్ లు, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిదులు, జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నుండి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థాగత ఎన్నికలపై జిల్లా వ్యవహారాలను డిసిసి అధ్యక్షులు ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులకు వివరించారు.

## ఎంపీ వద్దిరాజుకు సన్మానం



**హైదరాబాద్ బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సప్త సముద్రాలు దాటి అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో జరిగిన గ్లోబల్ మున్నూరుకాపు మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై తిరిగి మాతృదేశంలో అడుగిడిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవి చంద్రని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ సోమవారం ఉదయం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కే టీఆర్ తో కలిసి అల్లు కనకరత్నంకు ఎంపీ వద్దిరాజు నివాళులు



**హైదరాబాద్ బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు స్వర్గీయ అల్లు కనకరత్నం చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. సుప్రసిద్ధ హాస్య నటుడు దివంగత అల్లు రామలింగయ్య సతీమణి, మెగాస్టార్ చిరంజీవి అత్త, ప్రముఖ నిర్మాత అరవింద్ మాతృమూర్తి కనకరత్నం ఆగస్ట్ 30వ తేదీన మృతి చెందగా, దిశదిన కర్మకాండ జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది.ఈ కార్యానికి బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కమలాకర్, జగదీష్ రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత కనకరత్నం కుమారుడు అరవింద్, మనవళ్లు అర్జున్, శిరీష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ

### - మాజీ ఎంపీ నామ



**హైదరాబాద్ బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఘనంగా నిర్వహించుకోనున్న సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తున్నాయని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని నామ అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని నామ తెలిపారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని కోరారు.

## పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించిన జిల్లా రైతులు



**ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిధి.** పట్టుపురుగుల పెంపకంతో అధిక లాభాలు పొందవచ్చు నని ఖమ్మం పట్టు పరిశ్రమ ఉప సంచాలకులు ముత్యాలు తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లపూడి, రెబ్బవరం గ్రామాల నుండి 30 మంది రైతులు "పట్టు రైతుల విజ్ఞాన యాత్ర" గా మెదక్ జిల్లా తలకొండపల్లి మండలంలోని కోరింతకుంట గ్రామపంచాయతీలో గల సక్రు నాయక్ చెందిన పట్టుపురుగుల పెంపకం, రేరింగ్ షెడ్ లను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టు రైతు సంఘం అధ్యక్షుడు సక్రు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోరింతకుంట గ్రామంలో మల్బరీ సాగు అత్యధికంగా మొదటి స్థానంలో నిలవడం, రాష్ట్రం నుండి వందలాది రైతులు స్వయంగా వచ్చే పరిశీలించటం సంతోషంగా ఉందని తెలిపారు. ఖమ్మం పట్టు పరిశ్రమ ఉప సంచాలకులు శ్రీ ముత్యాలు మాట్లాడుతూ అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించే పట్టు పరిశ్రమ, సంవత్సరానికి 10 పంటల వరకు తీసే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే రైతాంగానికి పట్టు పరిశ్రమకు వారం లాంటిదని పేర్కొన్నారు. ఈ విజ్ఞాన యాత్ర లో పరిశ్రమ సహాయ అధికారులు కామేశ్వరరావు, దేవరాజు, డాక్టర్ ఎం లాల్, రవీందర్, రమేష్, శంకర్, తిరుపతి రెడ్డి, మోహన్, శశి, హరీష్, వెంకట్ తదితర రైతులు పాల్గొన్నారు.



# ఈనాటి అద్భుతాలన్ని ఒకనాటి ఆలోచనలే - గుండాల కృష్ణ

## యస్.బి.ఐ.టి. లో సృజనాత్మకంగా సాగిన బూటా క్యాంప్



**ఖమ్మం బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రస్తుతం అద్భుతంగా కనిపించేవన్ని ఒక నాటి ఆలోచనలలోనుంచి ఉద్భవించినవే నని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కళాశాలలోని ఇన్నోవేషన్ సెల్ ద్వారా నిర్వహించిన అంతర్గత హ్యాకథాన్, ఐడియ బూట్ క్యాంప్ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ తీక్షగా గమనిస్తే ప్రతి విషయంలోను సృజనాత్మకత కనిపిస్తుందని, సమాజంలో జరిగే మార్పులన్ని ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే సాధ్యమైనవని గుర్తు చేసారు.జాతీయ విద్యాశాఖ, విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్, ఎఐసిటిఈ వారు సంయుక్తంగా నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాను సిద్దపడు ఉద్దేశ్యంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా థింక్వాండ్ సి.ఈ.ఒ. అండ్ డైరెక్టర్ వరదా శ్రీనివాస్, టెక్ స్నాప్ ఏ.ఐ. చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ సాయిపవన్ సాకేత్, టాస్క్ తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదా శ్రీనివాస్ మాట్లాడుతూ తరగతి గదిలోనే రేపటి సమాజం తయారవుతుందని తెలిపారు. సాయిపవన్ సాకేత్ మాట్లాడుతూ ప్రతి అలోచన మొదట వింతగానే కనిపిస్తుందని, పట్టు వదలకుండ ప్రయత్నించినపుడే అద్భుతం సృష్టించగలమని తెలిపారు. నిన్నటి తరం ఆలోచనల నుంచే నేటి ఇంటర్నెట్ ఆవిర్భవించిందని బాలు ప్రవరాఖ్య వ్యాఖ్యానించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల ఇన్నోవేషన్ సెల్ విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టె క్రమంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం టాస్క్ వారి ఐ4టివై2.0 రాష్ట్రస్థాయి హ్యాకథాన్ లో తమ కళాశాలకు చెందిన 10 గ్రూప్ల అర్హత సాధించాయని, జాతీయ స్థాయిలో నిర్వహించిన బిజినెస్ ప్లాన్ ఛాలెంజ్లో కూడా తమ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు గుర్తుచేసారు. కళాశాల వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య మాట్లాడుతూ, ఇన్నోవేషన్ అనేది సృజనాత్మకత కూడిన ప్రక్రియ అని, విద్యార్థులు తమ ఆలోచనలను సామాజిక అవసరాలకనుగుణంగా వృద్ధిచేసి అంకుర సంస్థలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ సృజనాత్మకత దాగి ఉంటుందని, దానిని వెలికితీసే పనిలో తమ కళాశాల ఇన్నోవేషన్ సెల్ నిరంతరం కృషి చేస్తుందని, రానున్న రోజులలో మరిన్ని ఆవిష్కరణలు తమ కళాశాల నుంచి ఉద్భవిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన లోగోను ఆవిష్కరించారు మరియు వారు ప్రదర్శించిన ఆలోచనలు పలువురి ప్రశంసలు పొంది ఆలోచింపజేసాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డా. మురళిమోహన్, కోఆర్డినేటర్ పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోకటి సురేష్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** జూలూరుపాడు మండలం, పాపకొల్లు గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణం గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. రోకటి సురేష్ కుటుంబ సభ్యులుకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కిన రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు

## ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంబరం!



**ఖమ్మం బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సొంత ఇంటి కలలను నిజం చేస్తూ, రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు విజయవంతంగా ఉద్యోగ సంఘాల హౌస్ బిల్డింగ్ సొసైటీకి దక్కింది. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు.ఈ ప్రాజెక్టును దక్కించుకోవడానికి ఖమ్మంలోని వ్యాపారవేత్తలు ముమ్మర ప్రయత్నాలు చేయడంతో తీవ్రమైన పోటీ ఏర్పడటంతో ఉద్యోగులు ఆందోళన గురయ్యారు కానీ వ్యాపారవేత్తలతో సామరస్యంగా చర్చలు జరిపి ఈ ప్రాజెక్టును దక్కించుకోవడంతో ఉద్యోగులు సంబరాలతో మునిగితేలారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని, ఆనందోత్సాహాలతో ఈ విజయాన్ని జరుపుకున్నారు.తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో, ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు గర్వపడేలా రూపొందుతోంది. ఈ సందర్భంగా, ఖమ్మం జిల్లా వ్యాపారవేత్తలు సానుకూలంగా సహకరించినందుకు ఏలూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రాజెక్టు విశేషాలు:ఎనిమిది టవర్ల సముదాయం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్, నాన్-గెజిటెడ్, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, బ్యాంక్, ఎల్ఐసి, సింగరేణి, కేటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులందరికీ కేటాయింపు.

ఆధునిక సౌకర్యాలు క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ థియేటర్.

సరసమైన ధర చదరపు అడుగు కేవలం రూ.2500కే!

అనూహ్య స్పందన ఇప్పటికే 250 మంది ఉద్యోగులు ఎన్రోల్మెంట్ చేసుకున్నారు.

టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా మధ్యతరగతి ఉద్యోగుల సొంత ఇంటి కలలను నెరవేర్చే గొప్ప అవకాశం. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల కమ్యూనిటీకి ఆదర్శంగా నిలిచేలా ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేస్తాము అని తెలిపారు. ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు గౌరవ మంత్రుల సహకారంతో ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కిందని ఖమ్మం జిల్లా వ్యాపారవేత్తలు ఈ ప్రాజెక్టుకు సానుకూలంగా సహకరించినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉద్యోగులు, వ్యాపారుల మధ్య సౌహార్ద సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నాము," అని అన్నారు. ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా ఉద్యోగులకు స్థిరమైన నివాస సౌకర్యం కల్పించే లక్ష్యంతో రూపొందించబడి ఉద్యోగుల కలలు నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టా కిషోర్, డా. విజయ్ కుమార్, టీ ఎన్ జి ఓ జిల్లా సెక్రటరీ కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వెంకన్న, రాష్ట్ర కార్యదర్శులు జైపాల్, బాలకృష్ణ, టీ జి ఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, వేలాద్రి, ఎంపీడీఓ సంఘ అధ్యక్షులు మల్లెల రవి, ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి టీఎన్ జి ఓ కార్యవర్గం, టీజీవో కార్యవర్గం, ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు , లలితకుమారి,మృదుల,ఆంజనేయులు,సుధాకర్,రుక్మారావు,తదితరులు పాల్గొన్నారు



# తెల్లం వెంకట్రావు, సోయం బాబురావును సస్పెండ్ చేయాలి

## రాజ్ గోండులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి



**పెనుబల్లి, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మండల కేంద్రంలోని బ్రహ్మాలకుంట గ్రామంలో పెనుబల్లి మండల అధ్యక్షుడు పండు నాయక్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది.ఈ సమావేశానికి లంబాడీ హక్కుల పోరాట సమితి. రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్.దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బిఆర్ఎస్. పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును మరియు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలా చేరిన సోయి లేని సోయం బాబురావును. కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్ మరియు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి వారు కోరినారు. తెల్లం వెంకట్రావు. మరియు సోయం బాబురావు. ఆనాడు కాంగ్రెస్1976 లో శ్రీమతి ఇందిరా గాంధీ గారు పార్లమెంటు బిల్లు పాస్ చేశారని అది తెలియని ఇద్దరు దద్దమ్మలు మాట్లాడితే లంబడోళ్ళను తీసేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం చాలా దుర్మార్గం అన్నారు. అసలు అనిల్ కే చందా కమిటీ రాజ్ గుండులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆనాడే తీర్మానం చేసినారు. కానీ ఈ దద్దమ్మలు తలం వెంకట్రావు సోయం బాబురావు కు తెలియదా ఖబర్దార్ బిడ్డ ఖబడ్దార్ అని వారు హెచ్చరించినారు మేము అన్నదమ్ముల కలిసి ఉన్న ఆదివాసులు మరియు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు, ఇది రాజ్యాంగానికి విరుద్ధం అశాంతికి నెలకొనలని ప్రయత్నిస్తున్నారు, మీ సొంత రాజకీయ లబ్ధి కోసం గిరిజనుల మధ్య ఆదివాసుల మధ్య వైర్యాన్ని సృష్టించాలని చూస్తున్నారు, యావత్ తెలంగాణ బంజారా సమాజం మరియు ఆదివాసుల సంఘాలు దీన్ని పసిగడుతున్నాయి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మేం విన్నపం చేస్తున్నాము కాంగ్రెస్ అంటే గిరిజనులకు ఎనలేని అభిమానం ప్రేమ ఉంది ఇందిరాగాంధీ అంటే బంజారా బంజారా అంటే ఇందిరాగాంధీ అనే నానుడి ఉంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు తక్షణమే ఈ చల్లం వెంకట్రావు గారిని మరియు సోయం బాబురావుని పార్టీ నుండి సస్పెండ్ చేసి గిరిజనులకు అస్తిత్వాన్ని వారి హక్కులను కాపాడాలని వారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షుడు పండు నాయక్. కల్లూరు మండల అధ్యక్షుడు. బానోత్ నందు నాయక్ తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్. రాంబాబు నాయక్ కృష్ణా నాయక్. పులియా నాయక్. హుస్సేన్ నాయక్ రాము నాయక్ రవి నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి..పి డి ఎస్ యు



**ఖమ్మం టౌన్, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** పిడిఎస్యు ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని అత్య భవనాలతో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని గురుకులం జరిగి మరణిస్తున్న విద్యార్థులకు న్యాయ విచారణ జరిపించాలని నాణ్యమైన ఆహారాన్ని అందించాలి మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ల విడుదల చేయాలిసంక్షేమ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న డేట్ బిల్లులను విడుదల చేయాలి బి పి ఈ డి కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఈరోజు ప్రజావాణిలో ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యను పరిష్కరిస్తానని చెప్పి మాట తప్పింది బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది గురుకులాలలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ జరిగి మరణిస్తున్న విద్యార్థులకు న్యాయం చేయకుండా విచారణ చేయకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా పక్కదారి పట్టిస్తుంది అని వారన్నార మెస్ కాస్మోటిక్ చార్జీలను ఇంతవరకు విడుదల చేయకుండా విద్యార్థులను మోసం చేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉంది సంక్షేమ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న డేట్ బిల్లులు విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుంది ఈ బిల్లులు రాక విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని పెట్టకుండా ఈ ప్రభుత్వాలు కుట్రలు చేస్తుంది బీపీఈడీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఫైనల్ ఇయర్ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్లు ఇవ్వమంటే పెండింగ్లో ఉన్న ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని ఆ కళాశాల యజమాన్యం ప్రిన్సిపల్స్ విద్యార్థులను ఇబ్బంది పెట్టిన పరిస్థితి ఆ కళాశాలలో ఉంది పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ల విడుదల చేయాలి విద్యార్థులకు ఉచితంగా బస్ పాసులు ఇవ్వాలి చదిలా వ్యవస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలను ఏర్పాటు చేయాలి అత్య భవనాలతో నడుపుతున్న గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు ఎస్ ఎన్ ఆర్ బి జె ఎన్ ఆర్ మరియు పీజీ మరియు కాకతీయ యూనివర్సిటీ అనుబంధం కళాశాల లో చదువుకుంటున్న మహిళవిద్యార్థులకు ఆ కళాశాలకు అనుబంధంగా జనరల్ హాస్టల్స్ నుఏర్పాటు చేయాలి శిథిలా వ్యవస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ భవనాలను నూతనంగా ఏర్పాటు చేయాలి కానీ ఈ ప్రభుత్వాలు బడా కార్పొరేటర్ విద్యాసంస్థల కొమ్ముకాస్తూ విద్యార్థుల ప్రాణాలు పోతున్న ఇంతవరకు కార్పొరేట్ విద్యాసంస్థలపై విచారణ జరిపించకుండా వారికి కొమ్ము కాసిన పరిస్థితి కనపడతా ఉంది ఇప్పటికైనా కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థలు రద్దుచేసి ప్రభుత్వ విద్యాసంస్థలు బలపెతం చేయాలని వారు అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మరియు కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు మరియు లెక్చరర్ పోస్ట్ చేయాలి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. పి డి ఎస్ యుఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గాంధీ రాము అజయ్ లక్ష్మీనారాయణ అన్వేష్ విజయ్ వంశీ రాకేష్ పాల్గొన్నారు.

# భాజపా రాష్ట్ర కోశాధికారిగా దేవకి వాసుదేవరావు అభినందించిన జిల్లా అధ్యక్షులు నెల్లూరు



**ఖమ్మం బ్యూరో, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన కమిటీలో ఖమ్మం జిల్లా నాయకుడు దేవకి వాసుదేవరావుకి కీలక బాధ్యతలు లభించాయి. తాజాగా ప్రకటించిన జాబితాలో ఆయనను రాష్ట్ర కోశాధికారిగా నియమిస్తూ పార్టీ అధికారికంగా ప్రకటించింది.ఈ జాబితాలో ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, దేవకి వాసుదేవరావును హృదయపూర్వకంగా అభినందించారు.ఖమ్మం జిల్లా నాయకుడిగా దేవకి వాసుదేవరావు రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టడం పార్టీ బలపడేందుకు తోడ్పడుతుందని భాజపా శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

# నిబద్ధతగల కమ్యునిస్టు బక్కిరెడ్డి-సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**చింతకాని, 08 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** పార్టీ ఇచ్చిన పిలుపు తూచా తప్పకుండా అమలు చేసే అవులూరి బక్కిరెడ్డి నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పేర్కొన్నారు . కోమట్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా బక్కిరెడ్డి స్మాకరక స్థూపంకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ కోమట్లగూడెం అభివృద్ధిలో బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని వెంటబెట్టుకుని నాయకుల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరించేవాడన్నారు. బ్రతికినంతకాలం ఎర్రజెండాని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండలకార్యవర్గ సభ్యులుగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. బక్కిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళు లర్పించిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జుమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దొబ్బల వెంగళరావు, పదిమల వెంకటనర్సయ్య, జిల్లా సమితి సభ్యులు రాసాల మోహన్ రావు, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు వేముల జానకిరాములు, నాగిలిగొండ, కోమట్లగూడెం, నేరడ శాఖ కార్యదర్శులు చాట్ల రమేష్, రామిరెడ్డి, షేక్ దస్తగిరి నాయకులు వేమిరెడ్డి సీతారామిరెడ్డి, కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.